యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

ప్రజాశక్తి-మదనపల్లి : దేశానికి వెన్నెముక యువతేనని, దేశ భవిష్యత్తు వారి చేతుల్లో ఉందని మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ అన్నారు. మంగళవారం పేరెంట్స్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మోటివేటర్ రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై ఆసక్తితో చదవాలన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా క్రమశిక్షణ అవసరమని, దానికి కృషి పట్టుదల, సాయపాలన అవసరమని తెలిపారు. ఇవి ఉంటేనే ఏ రంగంలోనైనా ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చుని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులను వారి విద్య, కెరీర్ లక్ష్యాలను సాధించేలా ప్రేరేపించే లక్ష్యంతో తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. వ్యక్తిగత వృద్ధి, స్థితిస్థాపకత, ఇంజినీరింగ్ యొక్క సవాళ్లను నావిగేట్ చేయడంలో విద్యార్థులు చురుకైన విధానంను విద్యార్థులు అనుసరించాలని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసై ఎంతో మంది వారి జీవితాలను నాశనం చేసుకుంటునారు. ప్రతి ఒక్కరికీ తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది, కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారు. కొందరైతే దీనికి కారణం లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం చేయాల్సిన పని కూడా చేయరని తెలిపారు. లక్ష్యం గురించి ఆలోచించేవారు అవరోధాల దాటుకుంటూ, లక్ష్య సాధనకు అనువైన మార్గం గురించి శోధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం చేద్దాం

- గెలవాలంటే కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి
- ముఖ్య నాయకులతో వైఎస్.జగన్

పులివెందులలో ప్రజలతో కరచాలనం చేస్తున్న జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్/వేంపల్లె

సమస్యలపై పోరాటం చేద్దామని, మళ్లీ మనం గెలవాలంటే కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని జిల్లా ముఖ్య నేతలతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా బెంగుళూరు నుంచి హెలికాప్టర్‌లో ఇడుపులపాయకు 11.30 గంటలకు చేరుకున్నారు. ఇడుపులపాయలోని హెలిప్యాడ్ నుండి నేరుగా జగన్ తన తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్దకు వెళ్లారు. వైసిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్ సమాధికి పూలమాలలతో నివాళులర్పించారు. సమాధి వద్ద నుండి తన గెస్ట్ హౌస్‌కు వెళ్లారు. అక్కడే ముఖ్య నేతలతో ఆయన చర్చించారు ముఖ్యంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి మధ్య అభిప్రాయ బేధాలు ఉన్న విషయం తెలిసిందే. దీనిపై జమ్మలమడుగు ముఖ్య నేతలతో సుదీర్ఘంగా చర్చించి కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు కలుపుకొని ముందుకు వెళ్లాలని ఆలోచిస్తేనే మనం రాబోయే రోజుల్లో మన కూడా సాధించగలమని జగన్ ఆదేశించినట్లు సమాచారం. జిల్లాలోని వైసిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు జగన్ కలిచేందుకు పులివెందుల చేరుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా, చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో వారి వ్యక్తిగత సమస్యలతో పాటు ఆ ప్రాంత సమస్యలను జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చకపోతే పోరాటం చేసే దానికి సిద్ధంగా ఉంటామన్నారు. రాత్రి 9 వరకు ప్రజా దర్బార్ నిర్వహించారు. బుధవారం, గురువారం కూడా పులివెందులలోనే అందుబాటులో ఉండనున్నారు. అనంతరం వేంపల్లెలో నివాసం ఉన్న రుద్ర భాస్కర్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఇటీవల వివాహమైన నూతన దంపతులకు జగన్ ఆశీర్వదించారు. సివిల్ సప్లయ్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ వలి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పలకరించారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు వేంపల్లె నుండి పులివెందులకు బయలుదేరారు. పులివెందుల సమీపంలోని మెడికల్ కళాశాల వద్ద జగన్ సెల్ఫీ తీసుకున్నారు. మెడికల్ కాలేజీకి వచ్చిన సీట్లను కూటమి ప్రభుత్వం వెనక్కి పంపిందన్నారు. కాలేజీని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, ఎమెల్సీలు రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మాజీ ఎమ్మెల్యేలు రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, సుధీకర్‌రెడ్డి, మేయర్ సురేష్ బాబు, వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, బిఎస్ షెక్షావలి, టైల్స్ మౌల్లా, ఎంపిటిసి భారతి, పద్మా జయలక్ష్మి, కటిక చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

వైద్యానికి అధిక ప్రాధాన్యత

- డయాలసిస్ సెంటర్ ప్రారంభంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

డయాలసిస్ రోగితో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి ఏరియా ఆసుపత్రిలో మంత్రి నూతన డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డయాలసిస్ బాధితుల సమస్యను దృష్టిలో ఉంచుకొని రాయచోటి ఏరియా ఆసుపత్రిలో రోజూ వంద మందికి డయాలసిస్ చేయడానికి నూతన డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించామని చెప్పారు. గతంలో డయాలసిస్ చేయించుకోవడానికి తిరుపతి, చెన్నై వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లేవారని, ప్రస్తుతం ఆ ప్రయాస అవసరం లేదన్నారు. గతంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 60 మందికి మాత్రమే డయాలసిస్ చేసే సామర్థ్యం ఉండేదని, ఇప్పుడు బాధితుల సౌకర్యార్థం 60 నుంచి 100 మందికి డయాలసిస్ చేసే అవకాశం కల్పించామని చెప్పారు. ప్రభుత్వం వైద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. మనం తినే కల్తీ ఆహారం వల్ల అనేక జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ జనరల్ చెకప్ చేయించుకుని వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి 14 మండలాలకు మధ్యలో ఉందని దీంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చాలావరకు పేదలు వస్తుంటారని వారిని ఆప్యాయతతో స్నేహపూర్వకంగా పలకరించి వైద్య సేవలందించాలని చెప్పారు. మందుల కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు తాగునీరు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడూ టాయిలెట్లు శుభ్రపరుస్తూ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆస్పత్రిలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్, డాక్టర్లు నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్

రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువగా మంచినీటి, భూ సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతామని చెప్పారు. నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కరించడానికి ఇప్పటికే పలు గ్రామాలలో బోర్లు వేసి మోటార్లు బిగించామని పేర్కొన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి వాటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసానిచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు.

మంత్రిని కలిసిన జడ్‌పి సిఇఒ

కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్‌పి సిఇఒ ఓబులమ్మ మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్చల గురించి జడ్‌పి సిఇఒ చర్చించారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి అన్నారు. మంగళవారం సంబేపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ డిగ్రీ ఇంజినీరింగ్ బిఫార్మసీ వంటి ఉన్నతమైన విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ రూ. 3480 కోట్లు పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ దాని గురించి పట్టించుకోలేదని వాపోయాకరు. ఇప్పటికే 2024 - 25 విద్యా సంవత్సరం ప్రారంభమైందని, 1,3,5 సెమిస్టర్లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్క్యులర్ వచ్చిందని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం పెండింగ్‌లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నవంబర్ 6న చలో కలెక్టరేట్ వద్ద విద్యార్థులతో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేస్తే కూటమి ప్రభుత్వం దాన్ని మళ్ళీ ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు నిత్యావసర ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని జీవో నెంబర్ 77ను రద్దు చేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపచేలా చూడాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి విద్యార్థి తల్లికి వందనం వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు గురునాథ్, పవన్ కుమార్, తిరుమలేష్ నాయుడు, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి- రాయచోటి

అన్నమయ్య జిల్లాలో హార్సిలీ హిల్స్, గుర్రంకొండ వంటి ప్రాంతాలలో అడ్వెంచర్ పర్యాటకానికి మంచి అవకాశాలున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాను అడ్వెంచర్ టూరిజం హాబుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం జిల్లాలో పర్యాటక రంగానికి ఉన్న మంచి అవకాశాలు, సవాళ్ల గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో హార్సిలీ హిల్స్‌లో అడ్వెంచర్ టూరిజంకు మంచి అవకాశాలు ఉన్నాయని, జిల్లాలో ఉన్న వీరభద్ర స్వామి దేవాలయం, రెడ్డమ్మ తల్లి దేవాలయం, వంటి ఎన్నో దేవాలయాలు ఉండడం వల్ల టెంపుల్ టూరిజానికి కూడా మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గుర్రంకొండ ఫోర్ట్ వంటి చారిత్రక కట్టడాలు మన జిల్లాలో ఉండడం వల్ల హెరిటేజ్ టూరిజంకు కూడా మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం అన్నమయ్య జిల్లాలో వివిధ పర్యాటక కేంద్రాలలో చేపడుతున్న వివిధ రకాల పనుల గురించి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అడ్వెంచర్ టూరిజం హబ్‌గా అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని, దీనికి సంబంధించిన పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదికను వెంటనే సమర్పించాలని జిల్లా పర్యాటకశాఖా అధికారిని ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాలను కలుపుతూ పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఫుడ్ ఫెస్టివల్ లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఎక్కువ మంది పర్యాటకులు జిల్లాకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక కౌన్సిల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విజేతకు కప్‌ను అందజేస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి, అధికారులు

ప్రతి ఓటమి మరో విజయానికి నాంది

ప్రజాశక్తి - రాయచోటి

ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీలలో ఓడినవారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 68వ రాష్ట్రస్థాయి అండర్ -17 బాల, బాలికల కబడ్డీ పోటీల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణంలో గతంలో ఎన్నడు జరగని విధంగా జాతీయస్థాయి క్రీడలను తలపించేలా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు అత్యంత ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజులలో 25 రాష్ట్రాల క్రీడాకారులు మన ప్రాంతానికి వచ్చి వివిధ క్రీడా పోటీలు ఇదే మైదానంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులు చదువుపైనే కాకుండా క్రీడల్లో కూడా రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను క్రీడలకు కూడా ఇవ్వాలన్నారు. క్రీడలు మనకు గుర్తింపునివ్వడమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఉపయోగ పడతాయన్నారు. క్రీడా పోటీలలో బాలుర విభాగంలో మొదటి స్థానం కడప, రెండవ స్థానం అనంతపురం, మూడవ స్థానంకర్నూల్, నాలుగవ స్థానం చిత్తూరు జట్లు కైవసం చేసుకున్నాయి. బాలికల విభాగంలో మొదటి స్థానంలో చిత్తూరు, రెండవ స్థానంలో శ్రీకాకుళం, మూడో స్థానంలో అనంతపురం, నాలుగోస్థానంలో కృష్ణ జట్లు నిలిచాయి. విజేతలకు మంత్రి, డాక్టర్ లక్ష్మి ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా మెమెంటోలు, సీల్డ్స్, సర్టిఫికెట్లు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు, నాలుగవ బహుమతి రూ.10 వేలు అందజేశారు. సొంత నిధులు రూ. లక్ష 20 వేలు గెలుపొందిన క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎపి ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ భానుమూర్తి రాజు, డిఇఒ సుబ్రహ్మణ్యం, జిల్లా ఎసిజి సెక్రటరీ వసంతకుమారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయుడు, డిప్యూటీ డిఇఒ శివ ప్రకాష్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదనపల్లెను జిల్లాగా ప్రకటించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాబోయే రెండేళ్లు (2025, 2026) జనాభా లెక్కల సేకరణ చేపడుతున్న నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి మదనపల్లెను జిల్లాగా ప్రకటించి, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు మదనపల్లె ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాబోయే రెండేళ్లు దేశ వ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ చేపడుతున్నట్లు, అనంతరం 2027లో జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. జనాభా లెక్కల సేకరణ సమయంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు అవకాశం లేదన్నారు. ఆ వెంటనే జమిలి ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైతే ఇక జిల్లా ఏర్పాటుకు ఎలాగూ అవకాశం ఉండదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మదనపల్లె ప్రజల ఆకాంక్షలు గౌరవించి, వెంటనే మదనపల్లెను జిల్లాగా ప్రకటించాలని కోరారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే షాజహాన్ బాషా

ప్రజాశక్తి-మదనపల్లె

మున్సిపాలిటీ అభివృద్ధికి కావాల్సిన వనరులను సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమకూరుస్తామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ వి.మనూజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితి సరిగా లేదని, మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కావాల్సిన వనరులను సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమకూరుస్తామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పట్టిపీడిస్తోందని, దీనిపై కలెక్టర్‌ను సంప్రదించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్‌అజాం, జింకా వెంకటా చలపతి, పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డులలో నీటి సమస్య, వీధిలైట్ల సమస్య అధికంగా ఉందని, ఇంకా అనేక సమస్యలు తిష్ట వేశాయన్నారు. ఇందుకు అధికారులు సరైన రీతిలో స్పందించలేదని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్‌పర్సన్ స్పందిస్తూ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కౌన్సిలర్లకు మున్సిపల్ అధికారులు అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం అజెండాలోని అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'శ్రీజ్ఞానాంబిక'లో చెస్, టేబుల్ టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి-మదనపల్లి

స్థానిక శ్రీ జ్ఞాంబిక డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చెస్, టేబుల్ టెన్నిస్ పోటీలను ఎస్వీ యూనివర్సిటీ ఇంటర్ కొలిజియేట్ 2024 పురుషుల విభాగంలో నిర్వహించినట్లు కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎస్వీ యూనివర్శిటీ తిరుపతి ఇంటర్ కొలిజియేట్ 2024 చెస్ సెలక్షన్ టోర్నమెంట్‌లో 11 కళాశాలలు పాల్గొన్నాయని, 20 మంది క్రీడాకారులు 4 రౌండ్స్ పోటీపడగా ఇందులో విజేతగా బాలాజీ, ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి, మొదటి స్థాన, రెండవ స్థానంలో హర్షవర్ధన్, ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, తిరుపతి, అరవింద్, తిరుపతి, యస్వంత్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, తిరుపతి, జగపతి, కుప్పం డిగ్రీ కాలేజీ, కుప్పం ఎంపికయ్యారన్నారు. టేబుల్ టెన్నీస్‌లో సింగిల్స్ విన్నర్, హరిబాబు సింగిల్స్ సీకామ్ కాలేజీ, రన్నర్ సంతోష్, టేబుల్ టెన్నీస్ డబల్స్ విన్నర్స్ విజయ్ రాజ్, ప్రశాంత్ సీకామ్ డిగ్రీ కాలేజీ, రన్నర్స్ స్వరాజ్, మనోజ్ ఎస్వీ కాలేజ్. కరెపాండెంట్ గురు ప్రసాద్ షీల్డ్ బహుకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమాదేవి, బాలాజీ ప్రసాద్, బాల సుబ్రహ్మణ్యం, రాఘవేంద్ర వారిని అభినందించారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామస్తులు

వంక పోరంబోకు ఆక్రమణపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మండలంలోని ఫత్తేపురంలో వంకపోరంబోకును ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని తహశీల్దార్ పామిలేటికి ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు ఫత్తేపురం గ్రామస్థులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ సర్వే నెంబరు 982లో 4.44 ఎకరాల వంక పోరంబోకు భూమి ఉందని, ఈ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ పామిలేటి మాట్లాడుతూ సర్వేయర్‌తో కొలతలు వేయించడం జరిగిందని, మళ్లీ స్వయంగా గ్రామానికి వచ్చి పరిశీలించి, వంక పోరంబోకు భూమి ఎవరైనా ఆక్రమించుకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫత్తేపురం గ్రామస్థులు నరసింహులు, వెంకటేష్, ఈశ్వర, కిట్ట, చందు, మల్లి, క్రిష్ణమూర్తి, కిరణ్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రాంతీయ స్వర్ణోత్సవ మహా సభలో కమిటీని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా పి.ఎల్.ఎన్.వి.ప్రసాద్, అధ్యక్షులుగా జి.నాగేంద్ర, ప్రధాన కార్యదర్శిగా కె.శివయ్య, కోశాధికారిగా కె.రామచంద్ర, ఉపాధ్యక్షులుగా పి.రవి చంద్ర ప్రసాద్, మహిళా ఉపాధ్యక్షులుగా కె.తులశమ్మ, మండల సిపిఎస్ కన్వీనర్‌గా కె.శివ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా ఎం.నాగేశ్వరగౌడ్, డి.చెంగల్ రాజు, పి.వెంకట సుబ్బయ్య, కె.వెంకట సుబ్బయ్య, బి.హరినాథ్, ఎం.నాగ భూషణం రాజు, ఎం.వెంకట రమణ, ఆర్.సుబ్రమణ్యం, ఆర్.రెడ్డెమ్మ, పి.కవిత, పి.మంజుల వాణి, మండల కార్యదర్శులుగా డి.ఈశ్వర రాజు, కె.నరసయ్య, ఎ.చంద్రయ్య, డి.వెంకట రమణ, యు.అరుణా దేవి, జి.భాగ్యలక్ష్మిని ఎన్నుకున్నారు.

క్యాట్ ఫలితాల్లో 'శ్రీచైతన్య' ప్రభంజనం

ప్రజాశక్తి - రాయచోటి : కలెక్టరేట్ సమీపంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ సిబిఎస్‌సి విద్యార్థులు క్యాట్-24 మొదటిస్థాయి పరీక్షా ఫలితాల్లో 170 మంది అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా డివిజన్ ఎజిఎం డి.రమణయ్య ,ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్‌బాషా మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనప్పటికీ శ్రీచైతన్య విద్యార్థులే అత్యు త్తమ ప్రతిభ కనబరచడడానికి కారణం.. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులేనని చెప్పారు. యాజమాన్యం నిపుణులతో ప్రత్యేక బోధనా నైపుణ్యాలను ప్రవే శపెట్టి ఆధునిక విద్యావిధానాన్నిఅందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కళాభారతి కో-ఆర్డినేటర్ కుటుంబరావు వైస్ ప్రిన్సిపల్ కె.జీవానందం డీన్ శివ ప్రసాద్ ఐ-కాన్ ఇన్‌ఛార్జి నర్సింహులు ఎఐలు జి.రవి, రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

మొదటి వారంలో స్కిల్ సర్వే ప్రారంభం

మాట్లాడుతున్న దాసరి నాగార్జున

ప్రజాశక్తి - రాయచోటి

ముఖ్యమంత్రి ప్రతిష్టత్మకంగా చేపట్టబోయే నైపుణ్య గణనను జిల్లాలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి దాసరి నాగార్జున పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సచివాలయ సిబ్బందికి, నైపుణ్యభివృద్ధి సంస్థ సిబ్బందికి, ఉపాధి కార్యాలయం సిబ్బందికి నైపుణ్య గణన -2024 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా జిఎస్‌డబ్ల్యూ ఎస్.లక్ష్మీపతి, మదనపల్లి డిఎల్‌డిఒ అమరనాథరెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, దాసరి నాగార్జున, జిల్లా జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి దోణప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి అధికారి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో శిక్షణ తీసుకున్న వారు, తమ మండలాల్లో సచివాలయం ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల స్థాయిలో, మున్సిపల్ పట్టణాలలోఈ శిక్షణలు, ఎంపిడిఒ, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. సర్వేలో 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుంచి సమగ్ర డేటాను తీసుకుంటారని తెలిపారు. దీని ద్వారా ప్రాంతీయ పరిశ్రమకు అనుగుణంగా, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగ పడుతుందని తెలియజేశారు. గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్ సర్వే లో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా నైపుణ్య గణన ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్ ఆధారిత ఒటిపి, బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తారని, ఒటిపిని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని సూచించారు. స్కిల్ సెన్సెస్ కోసం ఎపి నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్యం యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేస్తారని చెప్పారు. ఒక్కో అభ్యర్థికి 10 నుంచి 25 ప్రశ్నలు నమోదు చేయాల్సి రావటంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుని ఉంటే సర్వే త్వరగా పూర్తిచేస్తే వీలు కలుగుతుందని తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. జిల్లా జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి మాట్లాడుతూ జిల్లా అభివద్ధిలో నైపుణ్య గణన గణాంకాలు ప్రముఖ పాత్ర పోషిస్తుందని, కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పరివర్తన చెందుతాయన్నారు. భవిష్యత్తులో వచ్చే మార్పులకు అనుగుణంగా యువత వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉద్యోగాలు పొందడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న నైపుణ్య గణనను (స్కిల్ సెన్సస్)ను సచివాలయ సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ, సీడాప్, నాక్, ఉపాధి కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న రూపానందరెడ్డి

ప్రతి గ్రామానికి సిసి రోడ్లు : 'ముక్కా'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసిరోడ్లు, డ్రెయినేజీ కాలువ, మంచినీటి సమస్య పరిష్కరిస్తామని రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని వెంకట్‌రెడ్డిపల్లె గ్రామంలో రూ.1.2 కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందని అన్నారు. కూటమి ప్రభు త్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించి గ్రామాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు కట్టా గుండయ్యనాయుడు, టివి రమణారెడ్డి, ఎన్ఎస్‌ఆర్, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి, పగడాల సోదరులు చంద్రశేఖర్, వెంకటేష్, రవీంద్రారెడ్డి, శేఖర్, తిమ్మిశెట్టి మణి, వేణుగోపాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులకు ఇంటి స్థలాలు చూపించాలి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని సుద్దమల్ల గ్రామ పరిధిలోని ఎగువ దళితవాడ దళితులకు 1994లో నాటి ముఖ్యమంత్రి తారక రామారావు ప్రభుత్వంలో మంజూరు చేసిన నివాస స్థలాల పట్టాలకు స్థలాలు చూపించాలని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నెంబర్ 374/2 గల భూమిని దళి తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న నేటికీ దళితులకు చనిపోతే పూడ్చుకోవడానికి స్థలము లేని ధీన స్థితిలో జీవిస్తున్నారని అన్నారు. 1994లో నాటి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ 50 కుటుంబాల దళితులకు నివాస స్థలాలు కేటాయించారు కానీ ప్రభుత్వాలు మారాయి పాలకులు మారారు దళితుల బ్రతుకులు మాత్రం మారలేదన్నారు. 30 సంవత్సరాలుగా స్థలాల కోసం ఎదురుచూస్తున్న దళితులకు భూమి కేటాయించలేదన్నారు. అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు సాగు భూములు వచ్చే విధంగా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు, సహాయ కార్యదర్శి పి.మహేష్, రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆక్రమణ స్థలంలో హద్దులు ఏర్పాటు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రం గాలివీడులో గేటు వద్ద నాలుగు రోడ్ల కూడలిలో 'రాత్రికి రాత్రే వెలసిన దుకాణాలు' అనే శీర్షికతో మంగళవారం ప్రజాశక్తి దిన పత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి సర్వే చేసి హద్దులు నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భాగ్యలత మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారికి నోటీసులు అందించి, అక్రమ నిర్మాణాలు అన్నిటిని తొలగిస్తామని పేర్కొన్నారు. సర్వే నంబర్ 921లో ఉన్న 5 ఎకరాల స్థలంలో ఆక్రమిస్తున్నారని కుర్మయ్య గారిరమేష్‌రెడ్డి సోమవారం ఇచ్చినా ఫిర్యాదు మేరకు సర్వే చేసి చర్యలు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్‌ఐ మండల సర్వేయర్ విఆర్‌ఒ ఆర్‌అండ్‌బి ఎఇ, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

కెఎస్‌ఆర్‌ఎం అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటరమణను సన్మానిస్తున్న విద్యార్థులు

'కోడింగ్' ప్రపంచం గురించి తెలుసుకోవాలి

ప్రజాశక్తి-రామాపురం

ఇంజినీరింగ్ విద్యార్థులు కోడింగ్ ప్రక్రియ ప్రపంచాన్ని గురించి తెలుసుకోవాలని కెఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటరమణ పేర్కొన్నారు. మండల పరిధి లోని బిట్స్ కళాశాలలో మంగళవారం కళాశాల చైర్మన్ ఎం.భాస్కర్ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు బిగినర్స్ కోడింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటరమణ ప్రోగ్రామింగ్ ప్రాథమికలను, ప్రోగ్రామింగ్ భాషల అంశాలను విద్యార్థులకు వివరిం చారు. ఈ వర్క్ షాప్‌తో విద్యార్థులు కోడింగ్ ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యా ర్థుల తమ భవిష్యత్తు కోసం బలమైన పునాది వేసుకునేందుకు కంప్యూటర్ సైన్స్ రంగంలో విజయవంతమైన వృత్తిని నిర్మించుకోనేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆలయ పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలోని కన్యమడుగు పంచాయతీ చిన్నమాచురెడ్డిపల్లెలో నూతనంగా శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ పనులకు దేవాదాయశాఖ అధికారులు మంగళవారం భూమి పూజ చేశారు. రూ.1.70 కోట్లతో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో రవిశంకర్‌రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, మల్లయ్య కొండ ఆలయ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట పాల్గొన్నారు.

టపాసుల దుకాణం ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల మండల పరిధిలో టపాసుల విక్రయాలు జరుపుకోవాలనుకునే యజమానులు తప్పనిసరిగా అనుమతి తీసుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని తహశీల్దార్ అరవింద్ కిషోర్ పేర్కొన్నారు. పుల్లంపేట బైపాస్ రోడ్డులో టపాసులు విక్రయించే స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా టపాసులు, పేలుడు పదార్థాలు నిల్వ ఉంచడం, విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని అన్నారు. టపాసులు కారణంగా అక్కడక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న దృష్ట్యా ప్రజలు, వ్యాపారులు సహకరించాలని తెలిపారు. పిల్లలు బాణాసంచా పేల్చేటప్పుడు తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. వీలైనంత వరకు పిల్లల చేత పేలుడు టపాసులను ఇవ్వకూడదని తెలిపారు. లైసెన్సు పొందిన దుకా ణంలోనే టపాసులు విక్రయాలు నిర్వహించాలని పేర్కొన్నారు. దుకాణాల వద్ద నీరు, ఇసుక, అగ్నిమాపక సామగ్రి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. లైసెన్సు లేకుండా టపాసులు విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అతి జాగ్రత్తగా టపాసుల విక్రయాలు జరపాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టపాసులు విక్రయించాలని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ అరవింద్ కిషోర్

రబీ నుంచి పంటల బీమా : ఎడిఎ

రైతులకు సూచనలిస్తున్న వ్యయసాయ అధికారులు

ప్రజాశకి-రైల్వేకోడూరు

రైతులకు రబీ సీజన్ నుంచి పంటల బీమా సదుపాయం ప్రభుత్వం కల్పించిందని సహాయ వ్యవసాయ సంచాలకులు కె.కవిత తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా విపిఆర్ కండ్రిగ, గంగారాజుపోడు గ్రామాలలో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రబీ సీజను నుంచి పంటల బీమాను రైతులు వాలంటరీగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రీమియం చెల్లించి బీమా సదుపాయం పొందాలని కోరారు. జిల్లాలో వరి, వేరుశనగ, టమోటా , మామిడి పంటలకి 2024-25 రబీ సీజన్‌లో బీమా వర్తిస్తుందని తెలిపారు. రైతు సేవ కేంద్రాలలో పనిచేయు విఎఎ, విహెచ్‌ఎలను సంప్రదించి పంటలకు ఇచ్చే గడువు లోపు కావలసిన పత్రాలు సమర్పించాలని కోరారు. ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీధర్ అరటి, బొప్పాయి, మామిడిలో అధిక దిగుబడులు సాధించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. బొప్పాయిలో సరైన నర్సరీ యాజమాన్యం ద్వారా వైరస్ తెగులు అదుపులో పెట్టవచ్చునని తెలిపారు.అరటి, బొప్పాయిలో మొక్కకు ఆరు నెలలలోపు మొక్కకి అందించవలసిన ఎరువులలో అధికభాగం అదించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. బొప్పాయిలో కంచె పంటలుగా జొన్న, మొక్కజొన్న, అవిసె వేయడం ద్వారా పసుపు జిగురు పళ్లెంలను ఎకరాకు పది ఏర్పాటు చేయడం ద్వారా వైరస్ తెగుళ్ళను సమర్ధ వంతంగా అరికట్ట వచ్చునని తెలిపారు. పంటలను పరిశీలించి చీడ పీడల నివారణ చర్యలు రైతులకు తెలియజేశారు.మామిడి, అరటిలో ఫ్రూట్ కవర్లను వాడటం ద్వారా పురుగుల నుండి రక్షణ తో పాటు పురుగు మందుల అవసరం కూడా తగ్గించి మంచి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో విహెచ్‌ఎ హరిత, నాగేంద్రప్రసాద్ మార్కెటింగ్ సిబ్బంది, ఎపి సిఎన్‌ఎఫ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి-పుల్లంపేట : ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని మండల వ్యవసాయాధికారి శ్రీకర్ తెలిపారు. మంగళ వారం మండలం పరిధిలోని రంగంపల్లి పంచాయతీ వడ్డిపల్లి, రెడ్డిపల్లి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రైతులకు ఇ-పంట నమోదు గురించి అవగాహన అవగాహన కల్పించారు. పకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జి పి.మస్తాన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో కలిగే ప్రయో జనాలు, పంటలలో వచ్చే తెగులు, పురుగులను ఏ విధంగా నివారించు కోవాలనో రైతులకు వివరించినట్లు తెలిపారు. బి.ప్రభాకర్ ఐసిఆర్‌పి ద్రవ జీవామృతం, డెమో చేసి రైతులకు చూపించారు. జీవామృతం ఏ విధంగా వాడాలో వివరించారు. వెటర్నరీ అసిస్టెంట్ తనూజ మాట్లా డుతూ మేకలు, గొర్రెలకు వ్యాధి నివారక టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది ఉదయభాను, రెడ్డిప్రవీణ్ మాట్లాడుతూ ఇ-పంట నమోదు ఖరీఫ్, రబీ సీజన్‌కు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో దిలీప్ కుమార్, ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది ఐసిఆర్‌పి ప్రభాకర్, లోకేశ్వర్‌రెడ్డి, ఇంద్రజ, సునీతాదేవి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- దొడ్డిపల్లిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి- కలకడ

మండల పరిధిలోని దొడ్డిపల్లెలో వైద్య శిబిరం నిర్వహించినట్లు ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎంవి.కిషోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు, వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలు తున్నాయని అన్నారు. మలేరియా, డెంగీ, అతి సారా బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశ్రభత పాటించాలని సూచించారు. వర్షాలతో తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని నీటిని కాచి వడపోసుకుని తాగాలని సూచించారు. మల విసర్జన కు మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని, చేతులు తరచూ శుభ్రత పాటించాలని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. జ్వరం, వాంతులు, విరేచనాలు వస్తే నిర్లక్ష్యంవహించకుండా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ఆరోగ్య కేంద్రాల్లో ఒఆర్‌ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయంలో వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. కార్య క్రమంలో ఎంపిహెచ్ఇఒ జి.జయరామయ్య, పిహెచ్‌ఎన్ కె.సుబ్బరత్నమ్మ హెల్త్ సూపర్‌వైజర్ ఎం.వెంకటేశ్వరరావు. బి.రెడ్డమ్మ, ఎంఎల్‌హెచ్‌పి గోపికృష్ణ, ఎఎన్‌ఎం శ్రీలక్ష్మీదేవి, ఆశా కార్యకర్త అమరావతి పాల్గొన్నారు.

కలకడ : రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి-తంబళ్లపల్లె : కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ముఖ్యమని కోసివారిపల్లె సిహెచ్‌సి డాక్టర్ ఆశాలత తెలిపారు. కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో కిషోర్ బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, రోజు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రుతుక్రమ సమయంలో పాటించాల్సిన ముందస్తు జాగ్రత్తలు, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ మునికుమార్, ప్రిన్సిపల్ శ్రీమతి పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలకు దూరం

- ఎస్‌పిఎస్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వసీం

ప్రజాశక్తి-కలికిరి

ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాల నుండి దూరంగా ఉండవచ్చునని ఎస్‌పిఎస్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వసీం తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజలంతా టపాసుల శబ్దాలు, పొగతో వాతావరణం కాలుష్యమై ఆరోగ్యంపై ఎన్నో దుష్ప్రభావాలు చూపుతాయని అన్నారు. ఈ దీపావళి సందర్భంగా పెరిగే కాలుష్యాన్ని నివారించేందుకు తగు సలహాలు, సూచనలు చేశారు. అల్యూమినియం, ఆర్సినిక్ సల్ఫైడ్ కారణంగా క్రాకర్స్ రంగులు, మెరుపులు ఉత్పత్తి చేస్తాయని, వీటి కారణంగా పిల్లలకు రసాయనాల ప్రభావంతో ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. కళ్ళు మండటం, గొంతునొప్పి వంటి సమస్యలు వస్తాయని, చర్మంపై దద్దుర్లు రాకుండా ఉండాలంటే కాటన్ వస్త్రాలు ధరించాలని సూచించారు. చర్మంపై దద్దుర్లు గమనిస్తే చల్లటి నీటితో శుభ్రం చేసి దానిపై లోషన్ రాయాలని, ముఖ్యంగా పిల్లలు, గర్భిణులకు శబ్దం, వాయు కాలుష్యం కారణంగా తలనొప్పి, తల తిరగడం వంటి సమస్యలు ఎదురవుతాయని అన్నారు. నీళ్ల ఎక్కువ తాగడం, కొబ్బరి నీళ్ల తీసుకోవడం, సూప్, జ్యూస్ వంటివి తీసుకోవాలని తెలిపారు. వాంతులు, తల తిరగడం, తలనొప్పి వంటి సమస్యలు ఉంటే వైద్యులు దగ్గరికి వెళ్లాలని సూచించారు. టపాకాయలు కాల్చడం వల్ల గాయాలు కాకుండా చూసుకోవాలని, ఏమరుపాటుతో గాయాలు అయితే కాలిన ప్రాంతాన్ని చల్లటి నీటిలో పెట్టాలని, నీటిలో ముంచిన వస్త్రాన్ని గాయంపై ఉంచాలని, కాలి బొబ్బలు వచ్చినట్లయితే వస్త్రాలను తొలగించాలని చెప్పారు. ఇరుకుగా ఉండే వీధుల్లో టపాసాలు కాల్చరాదని సంతోషంగా జాగ్రత్తగా దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న వైద్యులు డాక్టర్ వసీం, సిమ్రాన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజల ఆకాంక్ష మేరకే పనిచేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- రామసముద్రం

అధికారులు ప్రభుత్వ ఆదేశాలతో ప్రజల ఆకాంక్ష మేరకు పని చేయాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కుసుమ కుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా అభివృద్ధి సంక్షేమం నినాదంతో ముందుకెళుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ భాగస్వా మ్యంలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు. అనునిత్యం ప్రజలు తనను కలిసేం దుకు రావచ్చునని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయం అభివృద్ధిలో కీలకమని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిగా ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ నిర్మలాదేవి, ఎంపిడిఒ భాను ప్రసాద్, వైస్ ఎంపిపిలు వెంకటరమణారెడ్డి గంగాధర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గౌనివారి విజయకుమార్‌గౌడ్, కొండూరు నారాయణరెడ్డి, తిప్పన్న, కృష్ణంరాజుయాదవ్, చిన్నుస్వామి, సీతారామస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన మద్దిలేటి

ప్రజాశక్తి రైల్వేకోడూరు

జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు రైల్వే కోడూరు పట్టణంలోని హెచ్‌ఎంఎం ఉన్నత పాఠశాల విద్యార్థి మద్దిలేటి స్వామి ఎంపి కయ్యారని వ్యా యామ ఉపాధ్యాయులు కళ్యాణ్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుంచి 29 వరకు అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి కడప జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు.అందులో జాతీయస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారుడు మద్దిలేటి స్వామిని,మద్దిలేటి కి కబడ్డీలో ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణ్ వర్మను ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి అరుణకుమారి, ఐపిఈ భానుమూర్తి రాజు అభినందించారు.



మద్దిలేటిస్వామిని అభినందిస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎడిఇ గోవిందరెడ్డి

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని నూతనంగా వచ్చిన ట్రాన్స్‌కో ఎడిఇ గోవిందరెడ్డి తెలిపారు. మంగళ వారం కన్య మడుగు సబ్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. అక్కడ జరిగిన ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం విలేకరులతో మాట్లాడారు. రైతుల వ్యవసాయ సర్వీసులు, గృహ వినియో గదారులకు, మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతనంగా బోర్లు వేసుకున్న రైతులకు త్వరలోనే సర్వీస్ మంజూరు చేసి విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. అక్కడక్కడ లోవోల్టేజ్ సమస్య ఉందని సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసు కుంటామని చెప్పారు. ఆయన వెంట ఎఇ శేషాద్రి ఉన్నారు.

పంచాయతీ కార్మికుడు ఆత్మహత్యాయత్నం

- కాపాడిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణానికి చెందిన శ్రీని వాసులు అనే పంచాయతీ కార్మికుడు వ్యక్తి గత కారణాలతో మద్యం మత్తులో పట్టణం లోని జ్యోతిచౌక్ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్ప డ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సిఐ రాజారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. పోలీసులు ఎంత ప్రయత్నించిన ఎత్తయిన వాటర్ ట్యాంక్ పైనుంచి బాధితుడు శ్రీనివాసులును దింపలేకపోవడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఎస్.అబ్దుల్‌అమీద్ ,పురుషోత్తం, ఇమ్రాన్, రాజేంద్ర చేరుకొని సురక్షితంగా కిందకు దించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

నీటి ట్యాంకర్‌పైకి ఎక్కిన శ్రీనివాసులును కిందికి దింపుతున్న పోలీసు, అగ్నిమాపక సిబ్బంది

నూతనంగా ఎన్నికైన సభ్యులతో సిఐటియు నాయకులు

ఎపి ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వే కోడూరులో ఎపి ఆటో ట్రాలీ, టాటా మ్యాజిక్, ఫోర్ వీల్, డ్రైవర్ యూనియన్ సిఐటియు అనుబంధం మంగళవారం, మ్యాంగో మార్కెట్ యార్డ్‌లో పి.శ్రీనివాసలు అధ్యక్షతన సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ తెలిపారు.15 మంది ఆఫీస్ బేరర్లు, 27 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. యూనియన్, గౌరవ అధ్యక్షులుగా సిహెచ్. చంద్రశేఖర్, అధ్యక్షులుగా వి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కె. సుధాకర్, ఉపాధ్యక్షులుగా కె. పెంచలయ్య, ఆర్.నారాయణ, ఎ.గంగాధర్, యు.భరత్, అరవ నాగరాజు, సహాయ కార్యదర్శులు రాణా ప్రతాప్, కరీముల్లా, కె.నరేష్, డి.శ్రీనివాసులు, డి.శివయ్య, మహమ్మద్ రియాజ్, అలీ ఖాన్, మల్లిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

గ్రామసభతో భూ సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-రామాపురం

రైతులు భూ సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహశీల్దార్ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మండలంలోని నీలకంఠరావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలో రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నీలకంఠరావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలో 1644.18 ఎకరాలు రీసర్వే జరిపినట్లు తెలిపారు. భూమి కొలతల్లో తేడాలు వచ్చి ఉన్న ఒకరి భూమి మరొకరికి మారి ఉంటే పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన పడవలసిన పనిలేదని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్‌బాషా, రీసర్వే డిటి శశికళ, ఆర్ఐ, విఆర్ఒ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. మండలంలో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి 31వరకు సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని ఎంపిడిఒ తెలిపారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీలో రూ.22,732 లు రికవరీ చేయవలసిందిగా ఆడిటర్ మండల ఉపాధి సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందించారు. ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకుంటేనే సత్ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని గ్రామాల్లో ప్రోటోకాల్‌ను అనుసరించి సామాజిక తనిఖీ సభలో నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం కాకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో పీడీ వెంకటరత్నం, ప్రతాప్‌రెడ్డి, మండల ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నివేదిత అందరికీ ఆదర్శనీయం

ప్రజాశక్తి - రాయచోటి : సోదరి నివేదత భారతీయులందరికీ ఆదర్శనీయమని ఎపి యుఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు పేర్కొన్నారు. మంగళ వారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నివేదిక జయంతిని రాయచోటిలోని ఆపస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ మహిళలకు విద్య అవకాశాలు కల్పించి వారి అబివృద్ధికి తోడ్పడినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నివేదిత విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ఉద్య మంలో పాల్గొని దేశం కోసం పోరాడారున్నారు. ఈమె జన్మిం చింది అమెరికా అయినప్పటికీ భారతదేశానికి వచ్చి స్వధర్మాన్ని వీడి భారతీ యతను స్వీకరించా రన్నారు. స్వామి వివేకానందని బోధనలకు ఆకర్షితురాలై దేశం కోసం నిస్వార్థంగా పనిచేశారు అన్నారు.దేశంలో ప్లేగు వ్యాధి వచ్చిన పుడు అనేక సేవా కార్యక్రమాలు చేసి సేవకు మారుపేరుగా నిలిచారని కొని యాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుమతి, జిల్లా ఉపాధ్యక్షులు కవి త, జిల్లా కో-కన్వీనర్ శైలజ,జిల్లా కార్యదర్శి గీత, ఉపాధ్యాయులు అపర్ణ పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చాటిన విఎస్ఎన్ సిద్ధార్థ విద్యార్థిని

ప్రజాశక్తి-పీలేరు

పోలీసు శాఖ జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పీలేరు విఎస్ఎన్ సిద్ధార్థ పాఠశాల విద్యార్థిని తన ప్రతిభను చాటుకుంది. 'సైబర్ క్రైమ్ నివారణలో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై జిల్లా పోలీసులు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పీలేరు విఎస్ఎన్ సిద్ధార్థ ఒలంపియాడ్ విభాగంలో 9వ తరగతి చదువుతున్న సనా ముబారక్ జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించిందని విద్యా సంస్థ నిర్వాహకులు వడ్లమూడి మాధవి తెలిపారు. మంగళవారం ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సనా ముబారక్ ను విఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి, ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్‌పి నుంచి బహుమతి అందుకుంటున్న సనా ముబారక్

క్రైం కార్నర్

కొడుకు చేతిలో బాబాయ్ హత్య

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఓ కొడుకు తన సొంత బాబాయ్‌ని హత్య చేసిన సంఘటన సోమవారం రాత్రి వాల్మీకి పురం పట్టణంలో చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రొంపిచెర్ల, ఫజులు పేటకు చెందిన ఎఫ్.రమేష్(33) గత కొంత కాలంగా వాల్మీకిపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీలో తన అన్న రవి ఇంటిలో నివాసం ఉంటున్నాడని తెలిపారు. రవి, రమేష్ సొంత అన్నదమ్ములు కాగా రవి గూర్ఖాగా రాయచోటిలో ఉన్నాడు. రవి భార్య షర్మిల, రమేష్ భార్య బ్రతుకు దెరువు నిమిత్తం బెంగళూరుకు వెళ్లి పని చేసు కుంటున్నారని తెలిపారు. రమేష్ ఇక్కడే ఉంటూ తన అన్న కొడుకు అజయ్‌తో కలసి నివసిస్తున్నాడని తెలిపారు. అజయ్ స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పా ఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడని తెలిపారు. వీరి ఇరువురికి చిన్న చిన్న మనస్పర్థలు ఉండడంతో సోమవారం రాత్రి ఇరువురి మధ్య గొడవ కావడం తో ఇంట్లో ఉన్న కూరగాయల కత్తితో అజయ్ తన బాబాయ్ రమేష్‌ను పొడి చాడని చెప్పారు. గమనించిన స్థానికులు హుటాహుటిన 108కు సమాచారం అందించారని, 108 చేరుకునేలోపే రమేష్ మృతి చెందినట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసు పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు.

హత్యకు గురైన రమేష్ (ఫైల్ ఫొటో)